ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

7

గురువారం 15 ఆగస్టు 2024





వేడుకలకు ముస్తాబైన పరేడ్‌గ్రౌండ్

పంద్రాగస్టు ఏర్పాట్లు పూర్తి

- అట్టహాసంగా స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధం
- జెండా పండుగకు క్రీడా ప్రాంగణం ముస్తాబు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు
- నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ హర్ ఘర్ తిరంగా ర్యాలీ



స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

నరసరావుపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలకు నరసరావుపేట సత్తెన పల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణం సిద్ధమైంది. జాతీయ జెండాల రెప రెపలతో ప్రాంగణం ముస్తాబైంది. విద్యుత్ వెలు గుల్లో కలెక్టరేట్‌తో పాటు ఇతర కార్యాల యాలు నూతన శోభను సంతరించుకున్నాయి. గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూట మి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జరు గుతున్న తొలి జెండా పండుగ కావడంతో అధికా రులు భారీగా ఏర్పాట్లు చేశారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరిగే జిల్లా స్థాయి జెండా పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరు కానున్నారు. ఆయనే జాతీయ జెండాను ఆవిష్క రించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిం చనున్నారు. జిల్లాలోని రెవెన్యూ, పోలీస్ సహా అన్ని శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధి కారులకు ప్రశంసాపత్రాలను అందించను న్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం పంద్రాగస్టు ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం కాను న్నాయి. మంత్రి నాదెండ్ల స్వా తంత్ర్య దినోత్సవ సందేశానంతరం స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తారు. వివిధ ప్రభు త్వ శాఖల శకటాలను ప్రదర్శిస్తారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తా రు. ప్రభుత్వ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తు న్నాయి. విద్యా, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, అటవీ, వ్యవసాయ తది తర శాఖలు శకటాలను ఏర్పాటు చేశాయి. పోలీసు శాఖ స్టేడియం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది.



దాచేపల్లిలో 100 మీటర్ల జెండాతో విద్యార్థుల ర్యాలీ




సాగర్ ప్రధాన డ్యాంపై నిర్వహిస్తున్న ర్యాలీ

గ్రామగ్రామాన హర్ ఘర్ తిరంగా

మాచర్ల రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సం దర్భంగా బుధవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో హర్ ఘర్ తిరంగా ప్రదర్శన లు జరిగాయి. వివిధ శాఖల అధికా రు లు, వి ద్యా ర్థులు జెండాల తో ర్యాలీలు నిర్వహించారు. ప్రధానంగా నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్‌పీఎఫ్ అసి స్టెంట్ కమాండెంట్ ఎస్ శ్రీనివా సన్ నేతృత్వంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ బుధ వారం నిర్వహించారు. ప్రధాన డ్యాం నుంచి అం బేద్కర్ సెం టర్, మెయి న్ బజారు, డౌన్ మార్కె ట్, లాంచీ స్టేషన్ వరకు ర్యాలీ సాగింది. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మా ట్లాడుతూ స్వాతంత్ర్య దినో త్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించి నట్లు చెప్పారు. ఈ ర్యాలీలో సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పారిక్‌రాయ్, ఎస్ నర్సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

- వినుకొండలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో, మువ్వె న్న ల జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వందే మాతరం, భారత్ మాతాకీ జై అని విద్యా ర్థుల నినాదాలతో పట్టణ వీధులు హోరెత్తాయి. ర్యాలీలో ప్రదర్శించిన 500 అడుగుల జాతీయ జెండా ఆకట్టుకుంది. మాచర్ల పట్టణంలో వెయ్యి అడుగుల మువ్వన్నెల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ ర్యాలీని ప్రారంభించారు. దాచేపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో హర్‌ఘర్ తిరంగా కార్య క్రమం జరిగింది. వెయ్యి మందికి పైగా విద్యార్థులు, ప్ర భుత్వ అధికారులతో కలిసి 4 కిలోమీటర్ల ర్యాలీ జరిగింది.



ఆక్టోపస్ ఏఎస్పీకి ఇండియన్ పోలీస్ మెడల్

తాడేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుని కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఆక్టోపస్ ఏఎస్పీ కే రామచంద్రమూర్తిని ఎంపిక చేసింది. 2020 నుంచి వడ్డేశ్వరంలోని ఆక్టోపస్‌లో కార్యాలయంలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. 1991లో ఆర్‌ఎస్‌ఐగా విధుల్లో చేరి 2009లో అసిస్టెంట్ కమాండెంట్‌గా 2020లో అడిషనల్ ఎస్పీగా ఉద్యోగోన్నతులు పొందారు. గతంలో డిచ్‌పల్లి 7వ పటాలం, కొండాపూర్ 8వ పటాలం కాకినాడ 3వ పటాలం, మంగళగిరి 6వ పటాలంలో వివిధ హోదాల్లో ఆయన సేవలు అందించారు. 2004 నుంచి 2007 వరకు గ్రే హౌండ్స్, 2017 నుంచి 2020 వరకు స్టేట్ ఆర్మ్ ఇన్‌స్పెక్షన్ అధారిటీలో అత్యుత్తమ సేవలు అందించారు. 2012లో రామచంద్రమూర్తి సేవలకు గుర్తింపుగా ఏపీ పోలీస్ సేవా సంఘం సర్వీసులో 8 క్యాష్ రివార్డులు, 38 గుడ్ సర్వీస్ ఎంట్రీ, 25 అప్రియేషన్స్, 28 కమెంటేషన్స్, గోదావరి కృష్ణా పుష్క రాలలో 3 ప్రశం సాపత్రాలు పొందారు. రామచంద్రమూర్తికి ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ లభించం డంపై పోలీసు, ఆక్టోపస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



పోస్టల్ అధికారులు అందించిన జాతీయ జెండాతో మంత్రి లోకేశ్

ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా 3.0 కార్యక్ర మంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పంపిన లేఖను, జాతీయ జెండాను మంగళ గిరి సబ్ డివిజన్ పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరిం టెండెంట్ ఆర్ రాధాకృష్ణమూర్తి బుధవారం మంత్రి నారా లోకేశ్‌కు అందజేశారు. గుంటూరులో జరిగే స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన నున్న లోకేశ్‌కు మంగళగిరి తహసీల్దారు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. **- తాడేపల్లి టౌన్**



వినుకొండ పురవీధుల్లో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



విద్యుత్ కాంతుల్లో సచివాలయం

తుళ్లూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజధాని అమరావతి పరిధి లోని వెలగపూడిలోని రాష్ట్ర సచివాల యం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపా లతో అలంకరించారు. జాతీయ జెండా రం గుల విద్యుత్ దీపాల వెలుగుల్లో బుధవా రం రాత్రి సచివాలయం, అసెంబ్లీ భవనా లు కాంతులీనాయి. వైసీపీ ఐదేళ్ల పాల నలో ఆయా భవనాలను పట్టించుకోలేదు. గత టీడీపీ ప్రభుత్వంలో స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలకు సచివాలయం ముస్తాబు చేశారు. తిరి గి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో సచివాలయ భవనాలు నూతన శోభను సంతరించుకున్నాయని రాజధాని వాసులు హర్షం వ్యక్తం చేశారు.



విద్యుత్ వెలుగుల్లో మంగళగిరిలో ఎయిమ్స్ సముదాయం

నేటి నుంచి అన్న క్యాంటీన్లు

నరసరావుపేటలో ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల

నరసరావుపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చేం దుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నారు. నరసరావు పేటలోని స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి మున్సిపాల్టీ ఏర్పాట్లను పూర్తి చేసింది. నరసరావుపేటలో మొత్తం మూడు అన్న క్యాంటీన్లు గురువారం నుంచి అందుబాటులోకి రాను న్నాయి. ఇక్కడ అల్పాహారం, భోజనాన్ని రూ.5 చొప్పున ధరకు పేదల కు అందించనున్నారు. చిలకలూరిపేటలో మూడు, సత్తెనపల్లి, పిడుగు రాళ్ల, వినుకొండ, మాచర్ల పట్టణాల్లో అన్న క్యాంటీన్లను ఆయా నియో జకర్గాల ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు పాడుబెట్టిన అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తుం డటంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నరసరావుపేటలోని స్టేడియం వద్ద అన్న క్యాంటీన్

కుడి కాల్వకు నీటి సరఫరా కొనసాగింపు

నరసరావుపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ కుడికాల్వ ఆయకట్టుకు నీటి సరఫరాపై జలవనరుల శాఖ స్పష్టత ఇచ్చింది. జోన్-1 ఆయకట్టుకు నీటి సరఫరాను కొనసా గిస్తున్నారు. ఈ ఆయకట్టు పరిధిలో రైతులు వరి సాగు చేసుకోవచ్చని వెల్లడించింది. పమిడిపాడు బ్రాంచి కెనాల్ మినహా జోన్-1లోని పల్నాడు, గుం టూరు జిల్లాల పరిధిలోని ఆయకట్టు అం తటకి సాగు నీటి సరఫరా కొనసాగుతోంది. ఒక టో తేదీ నుంచి జోన్-2 ఆయకట్టులోని ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో సాగు నీటిని సరఫరా చేయను న్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీరు రవి బుధవారం తెలిపారు. వరి, పత్తి, మిరప తదితర పంటలు సాగు చేసుకో వచ్చన్నారు. నీటిని వృథా చేయకుండా పొదు పుగా పంటలకు విని యో గించు కోవాలని తెలిపారు.

సాగర్‌లో పూర్తి స్థాయికి నీరు

నాగార్జున సాగర్ జలాశయం నుంచి కుడి కాల్వకు 7,528 క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యాంలో నీటి మట్టం పూర్తి స్థాయికి అంటే 590 అడుగుల కు చేరింది. 312.05 టీఎంసీలకు జలాశయంలో 312 టీఎంసీల నీటి నిల్వ ఉంది. దీంతో డ్యాం క్రస్ట్ గేట్ల మళ్లీ తెరుచుకున్నాయి. బుధవారం డ్యాం రెండు గేట్లను తెరచి దిగువకు 16,200 క్యూసె క్కుల నీటిని విడుదల చేశారు. డ్యాం ఇన్‌ఫ్లో 63,123 క్యూసెక్కులు కాగా అదే స్థాయిలో నీటి విడుదల జరుగుతోంది.

1 నుంచి జోన్ - 2 ఆయకట్టుకు సాగు నీరు

బుగ్గవాగు రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 2.83 టీఎంసీలకు 0.63 టీఎంసీల నీటి నిల్వ ఉంది. బుగ్గవాగు నుంచి కుడి కాల్వకు 5,095 కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ పరిధిలో ము మ్మరంగా వరి నారు మళ్ల సాగు పనులు జరు గుతున్నాయి. మరో వైపు పత్తి, మిరప పంటలను రైతులు సాగు చేస్తున్నారు.



బుగ్గవాగు నుంచి విడుదలవుతున్న నీరు

గంజాయి విక్రేతల అరెస్టు

● 1.3 కేజీలు స్వాధీనం ● సీఐ రమేష్‌బాబు వెల్లడి



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు

తెనాలి, మారీసుపేట ఆగస్టు 14: పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తును అరెస్టు చేసినట్లు త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు తెలిపారు. బుధవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుల వివరాలను వెల్లడించారు. పట్టణంలోని సుల్తానాబాద్ కుమార్ పంపుల కాలనీ రైల్వే కరెంటు సబ్ స్టేషన్‌కి వెళ్లే రోడ్డులోని ఖాళీ స్థలం సమీపంలోని చెట్ల వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంమేరకు ఏఎస్ఐ బీ.రమేష్‌బాబు తన సిబ్బందితో దాడి చేశారు. ముక్కామల సంజయ్, కటికల సాయికుమార్, చిక్కాల గిడియాస్, మల్లెల వెంకట సుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ రెహమాన్‌లను అదుపులోకి తీసుకోగా, ఇద్దరు పరారయ్యారు. విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈ ముఠా 1.5 కేజీల గంజాయిని రూ.18 వేలకు కొనుగోలు చేసి, తెనాలికి తీసుకు వచ్చి చిన్నచిన్న ప్యాకెట్‌లుగా విక్రయిస్తున్నారు. వీరివద్ద నుంచి 1.3 కేజీ గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిందుతులను చాకచక్యంతో పట్టుకున్న ఏఎస్ఐ రమేష్‌బాబు, పీసీలు పీ.మురళి, డీ.సురేష్, జీ.సురేంద్రలను త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు అభినందించారు.

బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

తెనాలి అర్బన్, ఆగస్టు 14 : బీసీల బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపీలో అనంతరామన్ కమిషన్ సిఫారసు మేరకు తొలిసారిగా 25 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, అరంతకం మురళీధర్ కమిషన్ సిఫారసు మేరకు 44 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఎన్టీఆర్ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ శాఖలు, యూనివర్శిటీలు, ఎయిడెడ్ సంస్థలు, కార్పొరేషన్లలో రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. బీసీ సంక్షేమ సంఘం నేతలు జరిపిన సర్వేలో లక్ష వరకు బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయని వీటన్నింటిని భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేయాలన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఆగస్టు 14 : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 42.16 టీఎంసీల నీటి నిల్వవున్నట్టు ప్రాజెక్టు అధికారి ఏఈ రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎగువ నుంచి 23,646 క్యూసెక్కులు ప్రాజెక్టుకు చేరుతుండగా, దిగువకు 23,646 క్యూసెక్కులు విడుదలచేస్తున్నామని, వీటిలో 12,400 క్యూసెక్కులు పవర్ జనరేషన్ ద్వారా విడుదల అవుతుందన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించండి

● అధికారులకు మంత్రి నారా లోకేశ్ సూచనలు

● 26వ రోజు ప్రజాదర్బార్‌కు విజ్ఞప్తుల వెల్లువ

తాడేపల్లిటౌన్, ఆగస్టు 14: మంత్రి లోకేశ్ పలకరింపులోనే తమ సమస్యలు సగం పరిష్కారం అయినంత భరోసా అనిపి స్తుందని ప్రజాదర్బార్‌కు వచ్చిన అర్జీదారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ఉండవల్లిలోని ప్రజాదర్బార్‌కు 26వ రోజు బుధవారం విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.

వైసీపీ ప్రభుత్వ అండతో తన 25 ఎకరాల భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన సారిపాక నరసమాంబ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. తిరుమలలో నిర్వాసితులైన వారికి చిరు వ్యాపారాలు చేసుకునేందుకు హాకర్ లైసెన్సులు, షాపులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సుద్దల రాజుయాదవ్ మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి కారణంగా డిప్లమో సర్టిఫికెట్లు నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలోనే ఉండిపోయాయని, ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చిల్లపల్లి జగదీష్ విజ్ఞప్తి చేశారు. కాజ గ్రామంలోని తన 20 సెంట్ల వ్యవసాయ భూమిని అడంగల్, 1బీలో నమోదు చేయాలని మోదుగుల శేషుబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన వీ.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా గుడివాడలోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీలో పీజీ అడ్మిన్లు కల్పనకు చర్యలు తీసుకోవాలని కళాశాలకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.



బాధితుల సమస్యలను ఆలకిస్తున్న మంత్రి నారా లోకేశ్



దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి లోకేశ్

వైసీపీ ప్రభుత్వ హయాంలో రేపల్లెలో నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి తమ పేర్లతో అక్రమ రుణాలు పొందిన ఆర్పీ షేక్ ముంతాజ్, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలు మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 లక్షల మంది టూవీలర్స్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలని ఏపి టూవీలర్స్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కోరారు. కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరుతో పాటు టూవీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని విన్నవించారు.

ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన తనకు జన్మదిన తేదీ తప్పుగా నమోదుచేసిన కారణంగా వెటర్నరీ కౌన్సిలింగ్‌లో అర్హత సాధించలేకపోయాయని, తన సమస్యను పరిష్కరించాలని రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లికి చెందిన జీ.జయనాగ మల్లీశ్వరి మంత్రి నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తనకు వైద్యసాయం అందించాలని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన గంజి రామకృష్ణ కోరారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయాలని ప్రకాశం జిల్లా సీఎస్ పురంకు చెందిన దేవండ్ల తిరుపతయ్య మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఎలాంటి ఆధారం లేని తనకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని తిరుపతికి చెందిన 74 ఏళ్ల జి హైదర్బి అనే వృద్ధురాలు మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా ఉరుకుంద శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పని చేస్తున్న తనను వైసీపీ ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించిందని తిరిగి పునరుద్ధరించాలని ఉరుకుందకు చెందిన ఆర్ నర్సింహులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థలో (సీఆర్‌డిఏ) పని చేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆఫీస్ సబార్డినేట్, ఫెసిలిటేటర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది మంత్రి నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య దేశంలో మహిళలకు రక్షణ కరవు

● మంగళగిరి ఎయిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు

● వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనను ఖండిస్తూ నిరసన

● వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్

మంగళగిరి, ఆగస్టు 14: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పుకుంటున్న మన దేశంలో ఈనాటికి మహిళలకు రక్షణ కరవైందని మంగళగిరి ఎయిమ్స్ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కలకత్తా ఆర్జికర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనను ఖండిస్తూ స్థానిక ఎయిమ్స్ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎయిమ్స్ వైద్య కళాశాల నుంచి విద్యార్థులు 'వుయ్ వాంట్ జస్టిస్' ప్లకార్డులు చేతబూని మెయిన్‌గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ విశ్రాంతి కోసం వెళ్లిన వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడడం, అది కూడ కళాశాల ఆవరణలోనే ఈ ఘాతుకానికి పాల్పడడం స్వతంత్ర్య దేశానికే అవమానమని అన్నారు. కలకత్తా అర్జికర్ కళాశాలలో జరిగిన ఈ దారుణానికి బెంగాల్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. వైద్యుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక



మంగళగిరి ఎయిమ్స్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యవిద్యార్థులు

చర్యలు చేపట్టాలని కోరారు. తమ ఈ డిమాండ్లను నెరవేర్చేవరకు తమ ఈ నిరసనను కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు.

వైద్యులపై దాడులు అరికట్టేందుకు కఠిన చట్టాలు తేవాలి

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిషోర్ డిమాండ్

గుంటూరు(మెడికల్): వైద్యులపై దాడులు అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినచట్టాలు చేసి అమలు పర్చాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిషోర్‌కోరారు. మంగళవారం రాత్రి కలెక్టర్ బంగ్లా రోడ్‌లోని జీఎంఏ హాల్లో నిర్వహించిన ట్రైనీ పీజీ డాక్టర్ మౌమిత దేబాంత్ సంతాప సభ, క్యాండిల్ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. సభకు ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా వైద్యులపై దాడులు పెరిగిపోతున్నాయని డాక్టర్ నందకిషోర్ ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు పర్చా లని ఆయన డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ నగర కార్యదర్శి బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, ఉపాధ్యక్షుడు వెలగా మహేష్, బాలినేని సాయికృష్ణ, కే.రామలింగేశ్వర రావు, వీఆర్ తారక్‌నాథ్, సీహెచ్ విశ్వేశ్వరరావు, బీబీ.అప్పారావు, టీ.సేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంతాప సభలో పాల్గొన్న ఐఎంఏ వైద్యులు

రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, ఆగస్టు 14: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ అధికారులు బుధవారం ప్రాజెక్ట్ రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. రెండు గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 16200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా సాగర్ జలాశయం నీటిమట్టం 590.00 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7528 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7601 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,394 క్యూసెక్కులు, రెండు క్రస్ట్ గేట్ల ద్వారా 16200, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 63,123 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 63,123 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కాగా ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్లకు జాతీయ జెండా రంగులతో లైట్లను అమర్చారు.

స్నాక్స్ పంపిణీ విధులు వివాదాస్పదం

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం గుంటూరు జిల్లాలో పలువురు గ్రామ సచివాలయాల ఉద్యోగులకు కేటాయించిన విధులు వివాదాస్పదమయ్యాయి. సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి డీ.మధుసూదనరావు 50 మంది ఉద్యోగులకు వేడుకలు జరిగే పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో స్నాక్స్ పంపిణీ బాధ్యతలు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ జారీచేశారు. ప్రత్తిపాడు, తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల్లోని పలు మండలాలకు చెందిన వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లకు ఈ విధులు వేశారు. బుధవారం ఉదయం ఆయా ఉద్యోగులకు ఈసమాచారాన్ని తెలిపారు. దీనిపై వారు తీవ్ర అసంతృప్తికి గురై అసోసియేషన్ నాయకుల ద్వారా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీనిపై మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో సాంఘిక సంక్షేమ అధికారి మధుసూదనరావు తాను జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ని ఉపసంహరించుకొన్నారు.



నరసింహారావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్

మాచర్లటౌన్, ఆగస్టు 14: పట్టణంలోని 22వ వార్డు వైసీపీ కౌన్సిలర్ బత్తుల నరసింహారావు టీడీపీలో చేరారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పార్టీ కండువా కప్పి నరసింహారావును సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు యర్రాకుల సిద్ధయ్య, షేక్ సుభాని, గట్ల కోటిరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, ముస్తఫా, చంద్రం పాల్గొన్నారు.

జడ్పీ సీఈవో బదిలీ ?

● మాతృ శాఖకు వెళ్లనున్న వసంతరాయుడు

గుంటూరు సిటీ, ఆగస్టు 14 : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వసంతరాయుడు బదిలీకి రంగం సిద్ధమైంది. రేపో మాపో బదిలీ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికలకు ముందు జరిగిన బదిలీలలో అమలాపురం ఆర్డీవోగా ఉన్న వసంతరాయుడుని గుంటూరు సీఈవోగా ప్రభుత్వం నియమించింది. ఎన్నికలు ముగియటంతో మళ్ళీ మాతృశాఖకు వెళ్లేందుకు సీఈవో ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కూడా రెవెన్యూ శాఖ నుండి వచ్చిన వారిని తిరిగి అదే శాఖకు పంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వసంతరాయుడు బదిలీ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది.

విజ్ఞాన్‌తో కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఎంవోయూ



ఒప్పంద పత్రాలు స్వీకరిస్తున్న డాక్టర్ లావురత్తయ్య తదితరులు

గుంటూరు (విద్య),ఆగస్టు14: ఇంగ్లాండ్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయలోని ఇంగ్లీషు అసెస్‌మెంట్ విభాగం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంతో లింగ్వాస్కిల్ సర్టిఫికేషన్ ఇన్ ఇంగ్లీషు లాంగ్వేజ్ కార్యక్రమంపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వీసీ ఆచార్య పీ.నాగభూషణ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంబ్రిడ్జి వర్సిటీ సౌత్ ఏసియా రిజనల్ డైరెక్టర్ అరుణాచలం, సౌత్ ఇండియా డీజీఎం కార్తిసుబ్రమణియన్ తదితరులతో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అవగాహన పత్రాలు మార్చుకున్నారు. తొలిసారి విజ్ఞాన్‌లోనే ఈ ప్రోగ్రామ్ ప్రవేశ పెడుతున్నట్లు కేంబ్రిడ్జి ప్రతినిధులు వెల్లడించారు. విజ్ఞాన్ వర్సిటీలో కేంబ్రిడ్జి సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులతో అనుసంధానం కానున్నట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.86 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	96, 104,115
చికెన్ విత్ స్కిన్	184.00
చికెన్ స్కిన్ లెస్	194.00

78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

● రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె, ఆగస్టు 14: తీరప్రాంతంలోని నియోజకవర్గ ప్రజలకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, వారందరినీ స్మరించుకోవాల్సిన బాధ్యత నేడు మనందరిపై ఉందన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ పతాకం ఎగరాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్ గర్ తిరంగ నినాదాన్ని ఇచ్చారని, అందరూ ఆచరించాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రతిఒక్కరిలోనూ నింపుకుని వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రూ.25లకే జాతీయ పతాకం

గుంటూరు సిటీ, ఆగస్టు 14 : హర్ ఘర్ తిరంగా 3.0 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోస్టాఫీసుల్లో రూ.70 విలువ చేసే జాతీయపతాకం రూ.25కే విక్రయిస్తున్నట్లు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఉసర్తి యలమందయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు పోస్టల్ డివిజన్ పరిధిలోని రెండు హెడ్ పోస్టాఫీసులు, 53 సబ్ పోస్టాఫీసులతో పాటు 125 బ్రాంచి ఆఫీసుల్లో జాతీయ పతాకాలు అందుబాటులో ఉంచామన్నారు. గుంటూరు డివిజన్ పరిధిలో ఇప్పటికే 11,400 జాతీయ పతాకాలు తమకు అందాయని, వీటిని ప్రజలకు అందచేయటానికి సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటున్నారని ఆయన తెలిపారు.



కలుషిత నీటికి కారణమైన బోరింగ్‌ను సీజ్ చేయిస్తున్న పల్నాడు డీఎంహెచ్‌వో

దడపుట్టిస్తున్న డయేరియా

●వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు

● కలుషిత నీరే కారణ మంటున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

క్రోసూరు, ఆగస్టు 14 : క్రోసూరు మండలం హసానాబాద్‌లో డయేరియా దడపుట్టిస్తోంది. ఇప్పటికే సుమారు 50 మంది బాధితులు సత్తెనపల్లి, గుంటూరు, పిడుగురాళ్ళ, క్రోసూరు, రెడ్డిగూడెంలలోని ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధి ప్రబలటానికి కలుషిత నీరే కారణమని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ధ్రువీకరించారు. హసానాబాద్‌లో దొడ్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం శిబిరాన్ని డీఎంహెచ్‌వో బీ.రవికుమార్ సందర్శించారు. అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. వ్యాధి ప్రబలటానికి గ్రామంలోని బోరింగ్ నుంచి వచ్చే కలుషత నీరే కారణమని పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ సిరి చందన, డాక్టర్ మహమ్మద్ సాద్ తెలిపారు. పూర్తిగా జీరో కేసులు నమోదయ్యేవరకు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని డీఎంహెచ్‌వో సూచించారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి నాణ్యమైన నీటిని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆయన సత్తెనపల్లి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వైద్య శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మహమ్మద్ షాద్, డాక్టర్ సిరి చందనతో పాటు కమ్యూనిటీహెల్త్ అధికారి దివ్య, ఏఎన్ఎం ప్రసన్న వైద్యసేవలందిస్తున్నారు.

డయేరియాతో ఇద్దరు మృతి

కారంపూడి, ఆగస్టు 14: మండలంలోని ఒప్పిచర్లకు చెందిన చేపూరి కమలమ్మ (91), వంకాయలపాటి సత్యం (75) డయేరియాతో బాధపడుతూ బుధవారం మృతిచెందినట్లు డాక్టర్ రమ్య తెలిపారు. కమలమ్మ పిడుగురాళ్లలో, సత్యం నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. బుధవారం గ్రామంలో మరో రెండు డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. బత్తుల రాజేశ్వరి, కోటమ్మలు డయేరియాతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారన్నారు. గ్రామంలోని పొట్టి శ్రీరాములు కాలనీలో ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్థులపై విచారణ చేపట్టామన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్ గ్రామాన్ని సందర్శించి పారిశుధ్యంపై సిబ్బందికి సూచనలు చేశారు.

భోజనంలో పురుగులు వస్తున్నాయి

● ఏఎన్‌యూలో విద్యార్థినుల ఆందోళన

● రిజిస్ట్రార్‌కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నేతలు

పెదకాకాని, ఆగస్టు 14: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని విద్యార్థినుల హాస్టల్ మెస్ భోజనంలో పురుగులు రావటం దారుణమని ఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ యూనివర్సిటీ మహిళా హాస్టల్ మెస్‌లో విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, ఈ విషయంపై నెల రోజుల నుంచి పలుమార్లు చీఫ్ వార్డెన్‌కి చెప్పినా కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. భోజనంలో పులుగు రావటం, భోజనం సరిగా లేకపోవడం పదేపదే జరుగుతుందన్నారు. హాస్టల్లో మెస్ కమిటీ లేకపోవడంతో మెస్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించి, నాణ్యమైన, రుచి కరమైన భోజనాన్ని విద్యార్థినులకు అందించాలని రిజిస్ట్రార్‌ని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ సెక్రెటరీ కే.నవిత, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, మరియమ్మ, రిచా, మౌనిక, జిల్లా జాయింట్ సెక్రెటరీ పవన్, జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్ పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

● గుంటూరు మీదగా నరసపూర్, సికింద్రాబాద్, కాకినాడ టౌన్‌కు..

గుంటూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీదృష్ట్యా గుంటూరు మీదగా నరసపూర్, సికింద్రాబాద్, కాకినాడ టౌన్‌కు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 07169 నరసపూర్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బయలుదేరి రాత్రి 10.50కి గుంటూరు, 11.33కి సత్తెనపల్లి, అర్ధరాత్రి దాటాక 12.03కి పిడుగురాళ్ల, 12.25కి నడికుడి మరుసటి రోజు ఉదయం 5గంటలకు సికింద్రాబాద్ చేరుకొంటుంది. నెంబరు. 07170 సికింద్రాబాద్ - నరసపూర్ రైలు ఈనెల 19న సోమవారం సాయంత్రం 6.20కి బయలుదేరి రాత్రి 8.49కి నడికుడి, 9.10కి పిడుగురాళ్ల, 9.39కి సత్తెనపల్లి, 10.50కి గుంటూరు, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నరసపూర్ చేరుకొంటుంది. నెంబరు. 07187 కాకినాడ టౌన్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈనెల 17,19 తేదీల్లో రాత్రి 9గంటలకు బయలుదేరి గుంటూరు, సత్తెనపిల్లి, పిడుగురాళ్ల, నడికుడి మీదగా మరుసటి రోజు ఉదయం 9.05కి సికింద్రాబాద్ చేరుకొంటుంది. నెంబరు. 07188 సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈనెల 18, 20 తేదీల్లో సాయంత్రం 6.20కి బయలుదేరి నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు మీదగా మరుసటి రోజు ఉదయం 6.30కి కాకినాడ టౌన్‌కు చేరుకొంటుందని సీపీఆర్‌వో తెలిపారు.

47,894 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 49,968 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 47,894 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి ఒర ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 25,370 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	7500	16000	334	9000	16000
నెంబరు. 5	9000	12000	నెంబరు. 5	11500	13000
273	11500	12500	273	–	–
341	8000	16000	341	9000	16000
4884	--	--	4884	10000	14000
సూపర్ 10	10000	10000	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	8000	18800	తేజ	7500	18500
బ్యాడిగి	8000	15500	బ్యాడిగి	9000	15500
దేవనూరు డీలక్స్	8500	11500	దేవనూరు డీలక్స్	9500	12000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5000	11000

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి



ర్యాలీలో పాల్గొన్న శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- పట్టణంలో వెయ్యి అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ
- వాడవాడలా భారత్ తిరంగా యాత్ర

మాచర్లటౌన్, ఆగస్టు 14: ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తి భావంతో మెలగాలని మాచలర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో వెయ్యి అడుగుల మువ్వన్నెల జాతీయ పతాకాన్ని చేతభూని పట్టణ పురవీధుల్లో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశంలో భారత్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బాబుఖాన్, సూరె యలమంద, సంబోజు వేణు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి : దాచేపల్లి నగర పంచాయతీలో, బీజేపీ దాచేపల్లిశాఖ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతలు మువ్వల వెంకట మనోజ్, కొఠారి సురేష్, అనంత నరసింహారావు, తిరుమలవరపు సైదారావు, మల్లెవరపు నాగేశ్వరరావు, ఎస్ఐ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ రాజా, దాచేపల్లి హైస్కూల్ సీఎంసీ ఛైర్మన్ హఫీజ్, సాత్విక్‌లు పాల్గొన్నారు.



దుర్గిలో తరగతుల ముగింపు కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు

సర్పంచ్, కార్యదర్శులకు ముగిసిన శిక్షణా

వెల్దుర్తి, ఆగస్టు 14: పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, మాజీ జడ్పీటీసీ కళ్లం రామాంజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తాగునీరు, పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశహాల్లో చివరి రోజు శిక్షణలో గుంటూరు జడ్పీ సీఈవో వసంతరాయుడు మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో పంచాయతీలకు వచ్చే నిధుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు దయా సాగర్, జీ శ్రీనివాసరావు, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

దుర్గి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వీధిలైట్ల నిర్వహణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో గబ్రూనాయక్, ఎంపీపీసాయిశంకర్, ఎంపీడీవో గుప్త పాల్గొన్నారు.

గురజాలటౌన్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన చివరి రోజు సమావేశంలో వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ చార్జీల చెల్లింపు, పంచాయతీ అభివృద్ధిపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో వేముల శేషమ్మ చలమయ్య, ఎంపీడీవో ఫణికుమార్‌నాయక్, విస్తరణాధికారి జయ రాం నాయక్, సర్పంచ్‌లు కార్యదర్శులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ: గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు కలసి ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జెడ్పీ సీఈవో వసంత రాయుడు అన్నారు. చాగంటివారిపాలెం రైతు సేవాకేంద్రంలో జరుగుతున్న సర్పంచ్‌ల శిక్షణా శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో పీ పుట్టారెడ్డి, ఈవోపీఆర్‌డీ రూపవతి పాల్గొన్నారు.

బెల్లంకొండ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడవ రోజు ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లు ఇరువురు కలసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వర్షా కాలం సీజన్ కావటంతో మురుగు నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

మాచవరం: ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న పరిస్థితుల మేరకు పనిచేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరవచ్చునని డీఎల్‌డీవో గబ్రూనాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చివరి రోజు శిక్షణల కార్యక్రమంలో ఆయన పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాలు, జీపీడీపీ కార్యక్రమాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, ఈవోఆర్డీ వెంగళరావు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీచేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చివరిరోజు సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వాహణ, వీధిలైట్లు, పంచాయతీలకు సంబందించిన వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్స్‌గా మండలపు శైలేంద్ర కుమార్, కొమ్మవరపు అప్పారావు, నర్రా మమతలు వ్యవహరించారు. పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నకిలీలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తా

- పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
- కంపెనీలపై తదుపరి చర్యలకు ఆదేశాలు జారీ

అచ్చంపేట, ఆగస్టు 14 : మండలంలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన సుమారు వంద మందికి పైగా రైతులు గత సంవత్సరం నకిలీ మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోగా, వారికి న్యాయం చేసే దిశగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చర్యలు చేపట్టారు. బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద తాళ్ళచెరువు మిర్చి రైతులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను కలిసి సమస్యను విన్నవించారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన మిర్చి రైతులకు అండగా ఉంటానని, న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తాళ్ళచెరువుకు చెందిన వంద మంది రైతులు మూడు వందల ఎకరాల్లో యూఎస్ 450 మిర్చి రకం పంటను వేశారు. యూఎస్ 450 విత్తనాలను డీలర్ల ద్వారా కొనుగోలు చేశారు. మూడు వందల ఎకరాలకు పైగా ఈ పంట సాగు చేసిన రైతులు కాపు రాక పోవటంతో నష్టపోయారు. రైతులు కంపెనీ వారితో పాటు డీలర్లను సంప్రదించినా పట్టించు కోలేదని ఎమ్మెల్యే ప్రవీణ్‌తో విన్నవించారు. మిర్చి విత్తన కంపెనీ, డీలర్లపై చర్యలు తీసుకోవటంతో పాటు నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నకిలీ విత్తన వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని, సంబందిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో తాళ్ళచెరువు రైతులు జంగం శౌరిరెడ్డి, తుమ్మా కిషోర్‌రెడ్డి, తుమ్మా విజయారెడ్డి, బాసాని భాస్కర్‌రెడ్డి, మత్యాస్‌రెడ్డి, సుధాకరరెడ్డి, రాజారెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలసిన వారిలో ఉన్నారు.



తాళ్ళచెరువు మిర్చి రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

వడ్డెర సంఘీయులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 14:వడ్డెర సంఘీయులకు అండగా ఉంటానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ మండప నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి మాచర్ల పట్టణంలో వడ్డెర సంఘీయులు పార్టీకి అండగా ఉన్నారన్నారు. వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేముల నాగయ్య, గుంతల రామారావు, ఆదినారాయణ, ఉప్పుతోళ్ల రమేష్, టీడీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

- సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఆగస్టు 14 : విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా విలువైందని, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్నివమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తాను కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో విద్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గత సంవత్సరంలో ప్రతిభచూపిన విద్యార్థులకు కన్నా జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సుజాత, రాజేంద్రప్రసాద్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ ఎలినేడి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

మాచర్ల రూరల్, ఆగస్టు 14: మండలంలోని ఏడోమైలుకు చెందిన అరిగెల రాములమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నేతలు బుధవారం ఆ గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామిశెట్టి సైదారావు, రమావత్ బాలునాయక్, కొండా హుస్సేన్, బ్రహ్మయ్య, జూకూరి సత్యం, సంపతి గాలెయ్య, మేకల వెంకటేశ్వర్లు, హనుమంతురావు, అనంతరామయ్య, సూరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం.. రక్షించిన పోలీసులు

మాచర్ల రూరల్, ఆగస్టు 14: ఆత్మహత్య చేసుకోబోయిన మహిళను పట్టణ పోలీసులు రక్షించారు. పట్టణంలోని 17వ వార్డుకు చెందిన కుంభ రేణుక తన భర్త మల్లికార్జున తాగి వచ్చి హింసిస్తుండడంతో భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పట్టణంలోని బొంబాయి కంపెనీ కుడి కాలువలో దూకేందుకు ప్రయత్నిస్తుండగా స్థానికులు గమనించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కుడి కాలువ వద్దకు చేరుకొని ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు.

గురజాల సీఐగా దాసరి ప్రసాద్

గురజాలటౌన్, ఆగస్టు 14: గురజాల సీఐగా దాసరి ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రకాశం జిల్లా గిద్దలూరు నుంచి బదిలీపై గురజాలకు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన బాలకృష్ణ బదిలీపై వెళ్లారు. సీఐ ప్రసాద్‌ను స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ప్రతిభ

- ఉత్తమ ఫోటోగ్రఫీలో తృతీయ బహుమతి

పెదకాకాని, ఆగస్టు 14: ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఉత్తమ ఫోటోగ్రఫర్ పోటీల్లో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు అశోకుడికి తృతీయ బహుమతి లభించిందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి, కాంటెస్ట్ ఛైర్మన్ ఆచార్య జీ. అనిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకలో అశోకుడికి ఈ అవార్డు ప్రధాన చేయనున్నట్లు అనిత తెలిపారు.

రాజుపాలెం ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

రాజుపాలెం,ఆగస్టు14: రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కే.వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ షామీర్ బాషా బదిలీపై వెళ్లటంతో తుళ్ళూరు ఎస్ఐగా పనిచేస్తున్న వేణుగోపాల్ రాజుపాలెంనకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరణక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎవరూ హింసాత్మక ఘటనలకు పాల్పడవద్దని సూచించారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి

ప్రథమ పుష్కర ద్వాదశ వార్షికోత్సవాలు

రాజుపాలెం, ఆగస్టు14 : రాజుపాలెం గ్రామంలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ పుష్కర ద్వాదశ (12వ) వార్షికోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బాలాజీ ఆయల ట్రస్ట్ ఛైర్మన్ పొత్తూరి వెంకటరమ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు పౌరాణిక నాటికలు, కోలాటం ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఈ కార్యక్రమాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విద్యుత్ దీపాల వెలుగుల్లో వేంకటేశ్వర స్వామి దేవాలయం

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

పెదకూరపాడు, ఆగస్టు 14 : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేసి దేశ సమగ్రతనుచాటాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్టు అధికారులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు జాతీయ జెండాను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ హర్ ఘర్ తరంగా 3.0లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, బాధ్యత గల పౌరులందరూ వారి ఇంటిపై జాతీయజెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్‌చార్జి తహసీల్దారుగా కుటుంబరావు

మాచవరం, ఆగస్టు 14: మాచవరం మండల ఇన్‌చార్జి తహసీల్దారుగా దాచేపల్లి తహసీల్దార్ కుటుంబరావును ప్రభుత్వం నియమించగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బీఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. హెచ్‌టుహెచ్ వెరిఫికేషన్ పెండింగ్‌లో వున్న క్లైయిమ్స్ సంబంధిత అంశాలపై సిబ్బందికి పలు ఆదేశాలు జారీచేశారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యమివ్వాలని చూసించారు. సమావేశంలో ఆయా గ్రామాల బిఎల్‌ఓలు, విఆర్‌ఓలు, ఆర్ఐ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

రాజేష్ మృతదేహం లభ్యం

మాచర్లటౌన్, ఆగస్టు 14: కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపంతో కనిపించకుండాపోయిన చక్క రాజేష్ (30) మృతదేహం బుగ్గవాగు రిజర్వాయర్‌లో లభ్యమైంది. మంగళవారం రాజేష్ ద్విచక్ర వాహనాన్ని స్నేహితులు సాగర్ కుడి కాలువ వద్ద గుర్తించగా బుధవారం దుర్గి బుగ్గవాగు వద్ద నీటిలో తేలియాడుతూ మృతదేహం లభ్యమైంది. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాజేష్ తండ్రి కొండలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

రాజేష్ మృతి బాధాకరం.. ఎమ్మెల్యే జూలకంటి

టీడీపీ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా వ్యవహరించే చక్క రాజేష్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని రాజేష్ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. రాజేష్ చివరి కోరిక మేరకు అతని మృతదేహంపై టీడీపీ జెండాను ఉంచి నివాళులర్పించారు. అలాగే రాజేష్ మృతిపట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి సోషల్ మీడియా ద్వారా రాజేష్ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

దాచేపల్లి నూతన ఎంపీడీవోగా శోభారాణి

దాచేపల్లి, ఆగస్టు 14: దాచేపల్లి నూతన ఎంపీడీవోగా శోభారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె దాచేపల్లిలో పనిచేశారు. దీంతో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల కార్యదర్శులు స్థానిక ఎంపీడీవో కార్యాలయలో శోభారాణిని కలిసి అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని, ప్రజాప్రతినిధులు కూడా తమకు సహకరించాలని ఆమె కోరారు.

1.0451 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల,ఆగస్టు 14:సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులోని రెండు యూనిట్లనుంచి మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0451 ఎంయూల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ కొలేగుండ్ల వెంకటరమణ తెలిపారు. 3 క్రస్ట్ గేట్లను 5 అడుగల మేర ఎత్తి కరెంట్ తయారీ అనంతరం టేల్ రేస్ ఛానల్ ద్వారా మొత్తం 29 వేల క్యూసెక్కులను పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 7.08 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7 టీఎంసీల నీరు ఉందని ఇది 75.35 మీటర్లకు సమానమని వెంటకరమణ తెలిపారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14: యువత దేశభక్తిని, దేశంపై అభిమానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలో వాగ్దేవి విద్యాసంస్థలు, నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 3వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ర్యాలీ పల్నాడు బస్టాండ్ పాలకేంద్రం నుంచి గడియారస్తంభం, ఆర్డీవో ఆఫీస్ సెంటర్ వరకు జరిగింది. కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

నరసరావుపేట పట్టణంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో చేపట్టిన స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, అడిషనల్ ఎస్పీ బుధవారం పరిశీలించారు.

కేంద్ర నోడల్ అధికారుల బృందం పర్యటన

రొంపిచర్ల, ఆగస్టు 14: మండలంలోని రొంపిచర్ల గ్రామంలో కేంద్ర నోడల్ బృందం అధికారులు బుధవారం పర్యటించారు. కేంద్ర నోడల్ అధికారి, ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్యరాజు, కేంద్ర భూగర్భ జల శాఖ అధికారి మాధవ్‌లు జల జీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టిన చెరువును పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పీహెచ్‌సీ ద్వారా అందుతున్న వైద్య సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో రొంపిచర్లలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణకు అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 14: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని ఐసీడీఎస్ పీడీ ఉమారాణి పేర్కొన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మిషన్ శక్తి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల పై సంతగుడిపాడులోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మహిళలు 18సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదని తెలిపారు. కార్యక్రమంలో పౌష్టికాహార పదార్థాలను ఏర్పాటు చేశారు. ఆమె వాటినిపరిశీలించారు.

బాల్య వివాహంపై అధికారుల విచారణ

రొంపిచర్ల, ఆగస్టు 14: మండలంలోని సంతగుడిపాడులో బాల్య వివాహం నిర్వహిస్తున్నారంటూ సమాచారం రావటంతో ఐసీడీఎస్ పీడీ ఉమారాణి మంగళవారం సాయంత్రం గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాల్య వివాహం జరుగుతున్న ఇంట్లో ఎవ్వరూ లేకపోవటంతో వారి గురించి ఆరా తీశారు. పెండ్లి కుమారుడి స్వగ్రామంలో వివరాలను తెలుసుకొని అక్కడకు సమాచారం ఇచ్చారు.

మండల పరిషత్ కార్యాలయంలో ముగిసిన శిక్షణ తరగతులు

రొంపిచర్ల, ఆగస్టు 14: మండలంలోని రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఏ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పరిపాలన వ్యవస్థ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల విధులు గురించి శిక్షణపొందిన పంచాయతీ కార్యదర్శులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మీకుమారి, ఈవోపీఆర్డీ శివరామకృష్ణ పాల్గొన్నారు.

నరసరావుపేట రూరల్ ఎస్ఐగా లేఖ బాధ్యతల శ్రీకారం



నరసరావుపేట రూరల్, ఆగస్టు 14: పట్టణంలోని నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ఎస్ఐగా కె. లేఖ ప్రియాంక బుధవారం బాధ్యతలు చేపట్టారు. తుళ్ళూరు ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

ఉత్సాహంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

● ర్యాలీలో పాల్గొన్న వేల మంది విద్యార్థులు
● భారత్ మాతాకీ జై అంటూ మారుమోగిన వీధులు


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

వినుకొండ, ఆగస్టు 14: స్వాతంత్య్ర సమరయోధుల పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆగస్టు 15 భారత్ స్వాతంత్య్ర ధినోత్సవాన్ని పురస్కరించుకుని వినుకొండలో ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకుని బుధవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టారు. ర్యాలీని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. వినుకొండలో 500 అడుగుల జాతీయ జెండాల రెపరెపలతో కారంపూడి రోడ్డు కాలవకట్ట నుంచి నర్సరావుపేట రోడ్డులోని జాషువా కళాప్రాంగణం వరకు ఈప్రదర్శన సాగింది. జాషువా కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని రూపొందించిన ప్రధాని మంత్రి మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పోత్సహిస్తున్నారన్నారు. ఇదే సందర్భంగా పేదల ఆకలి తీర్చేందుకు ఆగస్టు 15 తేదీన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త నాగశ్రీను, నిశంకర శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా నాయకులు మేడం రమేష్, టీడీపీ నాయకులు పి.వి సురేష్, జానీ, పెమ్మసాని నాగేశ్వరరావు, విద్యార్థి నాయకులు నర్రకిషోర్, ప్రశాంత్, గీతాంజలి పాఠశాల డైరెక్టర్ కిషోర్, ఎంఈవో జఫ్రుల్లా, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గణపవరంలో 365 అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన

నాదెండ్ల, ఆగస్టు 14: మండలంలోని గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు భారీ జాతీయ జెండాతో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. 365అడుగుల జాతీయ జెండాతో ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో ఎనిమిది వందలమంది విద్యార్థులు జెండా ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణా నాయక్, ఎన్‌సీసీ ఏఎన్‌వో మహమ్మద్ రసూల్, పీడీ, పీఈటీ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీకాంత్, శ్రీను నాయక్, భరత్, సాంబశివరావు, సుధాకర్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో రెండు వందల అడుగుల...

చిలకలూరిపేట, ఆగస్టు 14: హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్‌వీఎస్ స్కూల్ వద్ద నుంచి ప్రారంభించి చౌత్ర సెంటర్, రిజిస్ట్రార్ కార్యాలయం, నరసరావుపేట సెంటర్ మీదుగా తిరిగి ఆర్‌వీఎస్ హైస్కూల్ వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. రెండు వందల అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు.

● వినుకొండ టౌన్, ఆగస్టు 14: పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్య్రం కోసం పోరాడిన దేశ నాయకుల వేషధారణతో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తేళ్ళ కృష్ణవేణి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వైఎల్ కిషోర్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న గీతాంజలి పాఠశాల విద్యార్థుల వేషధారణలు

పసుమర్రు గ్రామస్థుల పోరాటం అభినందనీయం

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


తారు రోడ్డు నిర్మాణ పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణ దేవరాయలు

చిలకలూరిపేట అర్బన్, ఆగస్టు 14: మాజీ మంత్రి రజనీ కుటుంబీకుల భూకబ్జాపై వ్యతిరేకంగా పోరాడి తిరిగి సాధించుకున్న పసుమర్రు గ్రామస్థుల పోరాటం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట జాతీయ రహదారిలోని గొర్రెల మండి వద్ద నుంచి పసుమర్రు వరకు తారురోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ అధికారం అడ్డం పెట్టుకొని బైపాస్ రోడ్డునే కబ్జాచేసిన వ్యక్తిగా మాజీమంత్రి విడదల రజిని, ఆమె కుటుంబంపై పోరాడిన వారిగా పసుమర్రు గ్రామస్థులకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. వారిపై పోరాటంలో టీడీపీ నేతలు దశరధ రామయ్య, సుబ్బారావు, ఇతర కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించారన్నారు. 110 అడుగుల మేర ఉన్న రహదారిని కూడా ఆక్రమించి ఒక కుటుంబం వారి సొంత ఆస్తిలా జాతీయ రహదారికి, బీటీ రహదారికి మధ్య ఒక గోడ కట్టి ఇది తమ సొంత ఆస్తి అని చెప్పటం, దాన్ని కొందరు అధికారులు సమర్థించటం విడ్డూరంగా ఉందన్నారు. చివరికి పసుమర్రు గ్రామస్థుల పట్టుదలతో రహదారి సాధ్యమైందన్నారు.

చిలకలూరిపేట పట్టణం నుంచి వెళ్లే రహదారిపై రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం పూర్తి చేస్తున్నామని, త్వరలో దానిని కూడా ప్రారంభిస్తామన్నారు. వీటికి తోడు మరో జాతీయ రహదారి కూడా రావటం జరిగిందని, ఓడ రేవు నుంచి నరసరావుపేట మీదుగా నకరికల్లు జాతీయ రహదారి కూడా మంజూరైందన్నారు. ఇప్పటి వరకు ఓడరేవు, చిలకలూరిపేట మధ్య పనులు జరిగాయని, ఇప్పటి నుంచి చిలకలూరిపేట నకరికల్లు వరకు పనులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం పట్టణంలో పునః ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్ భవనాలను ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిశీలించి పలు సూచనలు చేశారు. చిలకలూరిపేటలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ రహదారి బాగా దోహద పడతుందని, దీనికి లింకు రోడ్లు కూడా ఉన్నాయన్నారు.

గ్రామాలలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

● జడ్పీ సీఈవో వసంతరాయుడు

నరసరావుపేట రూరల్, ఆగస్టు 14: గ్రామాలలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వసంతరాయుడు అధికారులను ఆదేశించారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా బుధవారం గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వసంతరాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నర్సరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా సీఈవో వసంతరాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సర్పంచులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగిశెట్టి వెంకటేశ్వరరావు, ఏవో శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారు చేయడం గ్రామాభివృద్ధికి తోడ్పాటుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

ప్రధాన కార్యాలయాల్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

నరసరావుపేట లీగల్, ఆగస్టు 14: స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డాగ్‌స్క్వాడ్ బృందం పట్టణంలోని ప్రధాన కార్యాలయాలు ప్రధాన ప్రాంతాలలో బుధవారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ స్టేడియం న్యాయస్థాన భవనాలు, ఇతర కార్యాలయాల్లో సిబ్బంది తనిఖీలు చేశారు.

మహిళా హోమ్‌గార్డుకు ఎస్పీ సన్మానం

నరసరావుపేట లీగల్, ఆగస్టు 14: పల్నాడు జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా సేవలందిస్తూ బుధవారం ఉద్యోగ విరమణ పొందిన మహిళా హోంగార్డు డి.సుబ్బమ్మను పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ చనిపోయిన వారి పిల్లలకు పోలీస్ శాఖ తరపున బెనిఫిట్‌లు అందించారు. అనారోగ్య కారణాలతో మృతిచెందిన మహిళ హోంగార్డు రాజశ్రీ కుటుంబ సభ్యురాలికి 5లక్షల రూపాయలు అందజేశారు.

వినుకొండ బీజేపీ కన్వీనర్ లెనిన్‌కు సతీ వియోగం

వినుకొండ, ఆగస్టు 14: బీజేపీ వినుకొండ నియోజకవర్గం కన్వీనర్ యార్లగడ్డ లెనిన్‌కు సతీవియోగం కలిగింది. లెనిన్ సతీమణి యార్లగడ్డ శ్రీలక్ష్మి (42) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాల్లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుఝామున మృతిచెందారు. వినుకొండ నర్సరావుపేట రోడ్డులోని జయకృష్ణా టవర్స్‌లో ఆమె మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు నాగశ్రీను, నిశ్శంకర శ్రీనివాసరావు, వైద్యులు గోగునేని సాంబశివరావుతో పాటు పలువురు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. లెనిన్ కుమార్తె కెనడాలో ఉండడంతో, ఈ నెల 16వ తేదీన అంత్యక్రియలు చేపట్టనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఈపూరు ఎస్ఐగా ఉమామహేశ్వరరావు బాధ్యతల స్వీకారం

ఈపూరు, ఆగస్టు 14: ఈపూరు ఎస్ఐగా ఎం.ఉమామహేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్‌కే మహమ్మద్ ఫిరోజ్ బదిలీపై వెళ్ళారు. గుంటూరు సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తూ ఈపూరు కు బదిలీపై ఉమామహేశ్వరరావు వచ్చారు.

పాము కాటుకు గొర్రెల కాపరి మృతి

అంగలూరు (ఈపూరు) ఆగస్టు 14: మండలంలోని అంగలూరులో పాముకాటుకు గుర్రై కొక్కెర యలమందయ్య (40) అనే గొర్రెల కాపరి మృతిచెందాడు. మేతకోసం గొర్రెలను పొలం తోలుకువెళ్ళిన యలమందయ్యను పాము కాటువేసింది. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అక్కడ చనిపోయాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

నేడు మాంసం విక్రయాలు నిషేధం: కమిషనర్

వినుకొండ టౌన్, ఆగస్టు 14: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో గురువారం మాసం విక్రయాలను నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణ వేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువధ నిషేధిత కార్యక్రమంలో భాగంగా పట్టంలో చికెన్, మటన్ షాపులు, మూసివేయాలన్నారు. మాసం వంటకాలందించే హోటల్స్ రెస్టారెంట్లపై చర్యలు చేపడతామని హెచ్చరించారు.

మునిసిపల్ సిబ్బందితో చైర్మన్, కమిషనర్ సమీక్ష

చిలకలూరిపేట, ఆగస్టు 14: పట్టణంలోని వివిధ సమస్యలకు సంబంధించి మునిసిపల్ సిబ్బందితో బుధవారం మునిసిపల్ చైర్మన్ షేక్ రఫ్బానీ, కమిషనర్ గోవిందరావు సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలు, పారిశుధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత పనులను సిబ్బంది అహర్నిశలు పనిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. గురువారం జరగనున్న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు, శుక్రవారం జరగనున్న అన్న క్యాంటీన్‌ల ప్రారంభోత్సవం జరిగే ప్రదేశాల్లో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో డీఈఈ టీ వెంకటరమణ, టీడీపీ కౌన్సిలర్ల గ్రూపు నాయకుడు గంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిపాలన అదనపు ఎస్పీ రాఘవేంద్ర బదిలీ

నరసరావుపేట లీగల్, ఆగస్టు 14: పల్నాడు జిల్లా పరిపాలన అదనపు ఎస్పీ రాఘవేంద్రను ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

జవహర్ నవోదయలో ముగిసిన హ్యాండ్‌బాల్ పోటీలు

చిలకలూరిపేట, ఆగస్టు 14: చిలకలూరిపేట మండలం మద్దిరాలలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో దక్షిణ భారత దేశస్థాయిలో జరిగిన జవహర్ నవోదయ విద్యాలయాల హ్యాండ్‌బాల్ పోటీలు బుధవారం ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పలు జవహర్ విద్యాలయాల నుంచి నాలుగు వందల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, కరైకల్, మాహే, పుదుచ్చేరి, యానాం తదితర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల ముగింపు సందర్భంగా స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేశారు. నరసరావుపేట సర్కిల్ యూబీఐ ముఖ్య అధికారి మాధురి, ధనలక్ష్మి గ్రూపు సంస్థల డైరెక్టర్ సాధినేని హనుమంతరావు, నవోదయ విద్యాలయ సమితి విశ్రాంత సహాయ సంచాలకులు ప్రభాకరరెడ్డి, రోహిత్‌సిన్హా, పూర్వ విద్యార్థి డాక్టర్ రాజశేఖర్, నల్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడు ఎంపీడీవోగా హనుమారెడ్డి

యడ్లపాడు, ఆగస్టు 14: యడ్లపాడు ఎంపీడీవోగా వై హనుమారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యడ్లపాడు ఎంపీడీవోగా పనిచేస్తున్న వై.హనుమారెడ్డి ప్రకాశం జిల్లా బల్లికురవ మండలానికి వెళ్ళగా అదే జిల్లాలోని మద్దిపాడు మండల ఎంపీడీవో వై శ్రీనివాసరావు ఇక్కడకు వచ్చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీడీవోలను తమ సొంత మండలాలకు బదిలీచేసింది.

పైప్‌లైన్‌కు భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలి

శావల్యాపురం, ఆగస్టు 14: బీపీసీఎల్ పైప్‌లైన్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించకుండానే రైతుల పొలాలలో దౌర్జన్యంగా పైప్‌లైన్‌ల నిర్మాణం చేశారని, భూములిచ్చిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు, కారుమంచి గ్రామానికి చెందిన రైతులు బుధవారం శావల్యాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎఫ్ఏసీ తహసీల్దార్ వేముల వెంకట నాగరాజును కలసి వినతిపత్రాన్ని సమర్పించారు.

అభివృద్ధికి సహకరించండి: ఎంపీపీ రాధిక

ఈపూరు, ఆగస్టు 14: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఈదర రాధిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు గురించి అధికారులు వివరించారు. ఎంపీపీ రాధిక మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. గ్రామంలో మౌలిక వసతులపై సమీక్ష జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఏవీ రంగనాయకులు, తహసీల్దారు నళిని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా బాలకృష్ణ

బొల్లాపల్లి, ఆగస్టు 14: బొల్లాపల్లి ఎస్ఐగా ఏ బాలకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట రూరల్ ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై బొల్లాపల్లి వచ్చారు. బొల్లాపల్లిలో పనిచేస్తున్న ఎస్ఐ చెన్నకేశవులు బదిలీపై చిలకలూరిపేటకు బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు.

అన్న క్యాంటీన్‌కు రూ.50వేలు డాక్టర్ దంపతుల విరాళం


అన్న క్యాంటీన్‌కు విరాళం చెక్కును అందజేస్తున్న డాక్టర్ లావు సతీష్, డాక్టర్ అరుణ దంపతులు

చిలకలూరిపేట, ఆగస్టు 14: పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న మోడరన్ షాపింగ్ కాంప్లెక్స్‌లో బుధవారం ఏ-1 ఎమర్జెన్సీ, ఆర్థో ట్రామా సెంటర్, డయాబెటిక్ ఫుట్‌కేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ లావు సతీష్, డాక్టర్ లావు అరుణ దంపతులు కొత్తగా ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్‌కు రూ.50వేలు విరాళాన్ని ప్రత్తిపాటి పుల్లారావుకు అందజేశారు. అనంతరం ఈ సెంటర్‌లోని ఐసీయూ బ్లాక్‌ను శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో డాక్టర్ శ్రీకర్, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.